క్లుప్తంగా

చిన్నారులకు క్రీడాపోటీలు



డిచ్‌పల్లి: మండల కేంద్రంలో శనివారం పీవో డబ్ల్యూ, పీడీఎస్‌యూ, పీవైఎల్ సంయుక్త ఆధ్వర్యంలో చిన్నారులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య మాట్లాడుతూ.. రోజూవారి పనులతో సతమతమవుతున్న చిన్నారులు, యువతకు ఇలాంటి క్రీడాపోటీలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయన్నారు. క్రీడలతో సోదరభావం పెంపొందుతుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. నాయకులు ఎస్‌కే అషుర్, సాయిబాబా, మురళి, వాసరి మోహన్, గౌర, లలిత, శకుంతల, బాలమణి రజిత, సమీనా, శారద తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి



సిరికొండ: మండలకేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు శనివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కోరారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించినట్లు వారు తెలిపారు. లొంక ఆలయానికి త్రీ ఫేజ్ విద్యుత్, దొండ్ల వాగుపై వంతెన, కామారెడ్డి వైపు వెళ్లే మార్గంలో చర్చి వద్ద వాగుపై వంతెన, సిరికొండ సబ్ స్టేషన్ వద్ద వంతెన, వైకుంఠదామాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. వీటిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. నాయకులు దిగంబర్, మహేష్‌రెడ్డి, శోభన్, ఆసిఫ్, సంజీవ్, భాస్కర్ రెడ్డి, లింభన్న, రాజేందర్‌గౌడ్, గంగాధర్, జేజీ ఆర్, మహేందర్ తదితరులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



సిరికొండ: సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న ఐక్యత మహాసభల వాల్ పోస్టర్లను శనివారం మండలకేంద్రంలో పార్టీ నాయకులు ఆవిష్కరించారు. పార్టీ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. ఖమ్మంలో మార్చిలో నిర్వహించే మహా సభలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. మూడు కమ్యూనిస్టు పార్టీల ఐక్యత కార్మిక కర్షక విద్యార్థి మేధావులకు స్ఫూర్తిదాయకంగా నిలవనుందన్నారు. నాయకులు బాబన్న, దామోదర్, లింబాద్రి, రమేష్, సాయారెడ్డి, అనీస్, కిషోర్, గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు..



నిజామాబాద్ సిటీ: నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం నిజామాబాద్ డివిజన్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా విరివిగా ప్రచారం చేయాలని ఆయన కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రాఘవాపురం గోపాలకృష్ణాచార్య, కోశాధికారి శ్రీధర్‌చారి, డివిజన్ అధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు రాంచందర్, కోశాధికారి కాళీదాస్, సభ్యులు ప్రకాశ్, రమేశ్, శ్రీనివాస్, విజయ్ కుమార్, గంగయ్య, సుమన్ పాల్గొన్నారు.

అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో..



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని డీఐఈవో కార్యాలయంలో శనివారం తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం క్యాలెండర్‌ను జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రఘురాజ్ ఆవిష్కరించారు. సంఘ ప్రతినిధులు మామిడి విట్టల్, రాము, గుడిసెల శ్రీనివాస్, జోహాన్, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని చిట్టి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు అన్నదానం చేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇటుకలు తయారు చేసే కార్మికులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు.

వినియోగంలోకి వచ్చిన పార్కు

- 'సాక్షి' కథనానికి అధికారుల స్పందన
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



సాక్షి ఎఫెక్ట్..

న్యూహౌసింగ్‌బోర్డు కాలనీ పట్టణ ప్రకృతి పార్కులో ఏర్పాటు చేసిన గ్రీనరీ

నిజామాబాద్ సిటీ: నగరంలోని వినాయక నగర్ న్యూ హౌసింగ్‌బోర్డు కాలనీలోని పట్టణ ప్రకృతి పార్కు ఎట్టకేలకు వినియోగంలోకి వచ్చింది. గతంలో పార్కు అధ్వాన స్థితిపై 'సాక్షి' దినపత్రికలో నవంబర్‌లో కథనం ప్రచురితమైంది. ఇష్టారీతిన పెరిగిన చెట్లు పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది, పార్కులో 10శాతం పనులు పూర్తి అయితే వినియోగంలోకి వస్తుందని ప్రత్యేక కథనం ప్రచురించింది. దీనిపై స్పందించిన నగర మేయర్ దండు నీతూకిరణ్ మున్సిపల్ 20 రోజుల క్రితం మున్సిపల్ అధికారులతో కలిసి పార్కును సందర్శించారు. పార్కులో మిగిలిపోయిన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వాకింగ్ ట్రాక్ పనులు దాదాపుగా పూర్తి చేసి ప్రధాన గేట్ వద్ద పనులు పెండింగ్ పెట్టారు. మేయర్ ఆదేశాలతో ఇప్పుడు అట్టి పనులు సైతం పూర్తి చేయటంతో వాకింగ్ ట్రాక్ అందుబాటులోకి వచ్చింది. అలాగే గ్రీనరీ పనులు సైతం పూర్తి చేసి దాని చుట్టూ ప్రజలు సేదతీరేలా బెంచ్‌లను ఏర్పాటు చేయటంతో వృద్ధులకు కాలక్షేపంగా మారింది. మరోవైపు యువకులు శారీరక వ్యాయం చేసుకునేందుకు ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్నారు. ఇంకా పార్కులో అందమైన పూలమొక్కలు నాటడం పనులు పెండింగ్‌లో ఉండగా వీటిని త్వరలోనే పూర్తిచేస్తామని సంబంధిత మున్సిపల్ అధికారి తెలిపారు. పార్కు వినియోగంలోకి రావటం పట్ల స్థానిక ప్రజలు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.



పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్



పిల్లల ఆట పరికరాలు

వాకింగ్‌కు అనుకూలంగా ఉంది



పట్టణ ప్రకృతి పార్కు వాకింగ్‌కు ఎంతో అనుకూలంగా ఉంది. ఈ ప్రాంతంలో తెలంగాణ అమరవీరుల పార్కు ఒక్కటే ఉండటంతో అందులో వాకింగ్ చేసేవారితో రద్దీగా ఉంది. ఇప్పుడు పట్టణ ప్రకృతి కేంద్రం అందుబాటులోకి రావటంతో ప్రజలకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వచ్చింది.

– దశరథ్, నగరవాసి

మరిన్ని సౌకర్యాలు కల్పించాలి



పట్టణ ప్రకృతి పార్కులో ఇంకా కొన్ని పనులు పూర్తి కావల్సి ఉన్నాయి. వాటిని కూడా త్వరగా పూర్తిచేస్తే ఈ ప్రాంత వాసులకు ఎంతో సౌఖ్యంగా ఉంటుంది. పార్కులో మంచి ఔషధ మొక్కలు ఉన్నాయి. వాటిని కాపాడితే పార్కులో మంచి ఆక్సిజన్ లభిస్తుంది.

–ప్రభాకర్‌రెడ్డి, స్థానికుడు

ఓపెన్ జిమ్‌తో ప్రయోజనం



పట్టణ ప్రకృతి పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ మగవారికి, మహిళలకు ఎంతో ఉపయోగంగా ఉంది. పార్కులో అందమైన పూలమొక్కలు పెంచితే పార్కు మరింత అందంగా కనబడి, మంచి ఆహ్లాదకరంగా ఉంటుంది.

–జగన్‌రెడ్డి, నగరవాసి

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ధర్పల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మణ్ కోరారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అనంతరం కేంద్ర పథకాలతో ముద్రించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటితో కలిగే ప్రయోజనాల గురించి గ్రామాలలో ప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఎంపీవో రాకేష్, ఏపీఎం సునీత పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని చిన్నబజార్‌లోగల లక్ష్మీనారాయణ మందిరం ఆవరణలో శనివారం క్షత్రీయ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు హజారి మదన్ మోహన్, భారడ్ గంగా మోహన్, ముగ్గుల పోటీల కన్వీనర్ సాత్ పుతే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. వందమంది యువతులు, విద్యార్థినులు పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు కౌన్సిలర్లు సంగీత ఖాందేష్, అల్జాపూర్ రేవతి బహుమతులు అందజేశారు. సమాజ్ ప్రతినిధులు రెడ్డి ప్రకాష్, గటడి కిషన్, జెస్సు ఆనంద్, కోశాధికారి వైద్య సంజయ్, హజారీ రమేష్, షికారి శ్రీనివాస్, సంతని విజయ్, బారడ్ రమేష్, సభ్యులు గట్టడి సత్యనారాయణ, బొబిడే గంగా కిషన్, డీకే శ్రీహరి పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో ముగ్గులు వేస్తున్న యువతులు

అర్హులకు పథకాలను అందించాలి

బోధన్: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు పేర్కొన్నారు. ఆరుగ్యారంటీ స్కీంల లబ్ధిదారుల ఎంపికను, గ్రామ, వార్డుల్లో సభలు నిర్వహించి ఎంపిక చేయాలని రాష్ట్రమంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పార్టీ కార్యదర్శి మల్లేష్ మాట్లాడారు. ఈవిధానం ద్వారా అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. నాయకులు పడాల శంకర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అందరి ఆమోదంతోనే చేరికలు

సిరికొండ: కాంగ్రెస్‌లో ఇతర పార్టీల నాయకులను ఆయా గ్రామాలకు చెందిన స్థానిక నాయకుల ఆమోదంతోనే చేర్చుకుంటామని పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, పార్టీ అధినాయకత్వం సూచనల మేరకు అందరం నడుచుకుందామని ఆయన అన్నారు. ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే వద్ద పేరుపేరున తగిన గుర్తింపు ఉందని, శుక్రవారం జరిగిన చేరికల విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

బాధితులకు నగదు అందజేత



సిరికొండ: మండలంలోని తూంపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన దాసరి నడ్పి రాజన్న కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఏశాల మహేందర్ రూ.ఐదు వేల నగదు,25 కిలోల బియ్యం అందజేశారు. రాజేశ్వర్‌గౌడ్, శ్రీకాంత్, రాజు, భూమాగౌడ్, ఎర్రన్న, బాల్‌రెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు



సిరికొండ: ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ అన్నారు. శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత సైన్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికైన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను ఆయన అభినందించారు. స్కౌట్స్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి సాల్మన్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య, ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు లింగం, నాగేష్ పాల్గొన్నారు.

బోరుబావి తవ్వకం

ఇందల్వాయి: మండంలోని గన్నారం మహిళా సంఘం భవనం వద్ద జెడ్పీటీసీ నిధులతో బోరుబావిని తవ్వించినట్లు టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దాసు, ఎంపీటీసీ లావణ్య తెలిపారు. నిధులు మంజూరు చేసిన జెడ్పీటీసీ సుమన రెడ్డికి మహిళా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడాకారులకు అభినందన



నిజామాబాద్‌నాగారం: మోపాల్ మండలం బోర్గం గ్రామానికి చెందిన పుట్‌బాల్ క్రీడాకారినులను శనివారం ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఈగ సంజీవ రెడ్డి శనివారం అభినందించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెలు పుట్‌బాల్ క్రీడలో రాణిస్తూ తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఈసందర్భంగా సంజీవరెడ్డి వారిని అభినందించారు. కోచ్ నాగరాజ్‌తో ఆయన మాట్లాడి వారికి మంచి శిక్షణ ఇవ్వాలని, కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు.

ఆధ్యాత్మికం

నేడు ఇందూరు తిరుమలలో 'భోగి'

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో భోగి పర్వదినం సందర్భంగా ఆదివారం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మా పల్లె చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నర్సింహాదాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం గోదాదేవి కళ్యాణం, భక్తి గానామృతం కార్యక్రమం, అన్నమయ్య కృతుల సంకీర్తన, తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సాయంత్రం నుంచి భోగి వేడుకలు, రాత్రి విశేష ఏకాంత సేవ ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపు సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ఎల్‌బీఎస్ నగర్ కాలనీలోగల సాయిబాబా ఆలయం 24వ వార్షికోత్సవం సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి అశోక్‌రావ్ కులకర్ణి ఒక ప్రకటనలో తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం నామస్మరణ, హారతి, అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



సుభాష్‌నగర్: నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ నివాసంలో శనివారం అయ్యప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు రాజశేఖర్ శర్మ వేదమంత్రోచ్చరణల మధ్య పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సహా కన్నెస్వామి ధన్‌పాల్ వినయ్‌కుమార్, అయ్యప్ప స్వాములు ధన్‌పాల్ ప్రణయ్‌కుమార్, డాక్టర్ సందీప్‌రావు, ఇతర స్వాములు పేటతుళ్లై ఆడారు. అనంతరం మహా అన్నదాన ప్రసాదం వితరణ చేశారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



అయోధ్య అక్షింతల శోభాయాత్ర



నిజామాబాద్‌రూరల్(జక్రాన్‌పల్లి): జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ గ్రామంలో శనివారం అయోధ్య రాముల వారి అక్షింతలకు శోభాయాత్ర నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, సర్పంచ్ అక్కపత్రి సురేష్, ఎంపీటీసీ సంకేపల్లి పద్మ, కార్యదర్శి, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని పడగల్ ఒడ్డెర కాలనీలో శనివారం అయోధ్యశ్రీరాముడి అక్షింతలను హిందూ సంఘాల ప్రతినిధులు ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకుముందు స్థానిక హనుమాన్ మందిరం వద్ద అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పిల్లలతో స్నేహభావం కలిగి ఉండాలి





మాట్లాడుతున్న జడ్జి సునీతకుంచాల.. నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నిజామాబాద్‌అర్బన్: తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహభావంతో ఉండాలని జిల్లా జడ్జి సునీత కుంచాల పేర్కొన్నారు. నగరంలోని నిర్మల హృదయ పాఠశాల 63వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జడ్జి సునీత కుంచాల ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు.

పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని, మన పిల్లలే మన భవిష్యత్ అని అన్నారు. ఈ పాఠశాల ఆవరణంలోకి అడుగుపెట్టగానే తన స్కూల్ జ్ఞాపకం వచ్చిందని అన్నారు. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్మల హదయ పాఠశాల సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలకు మంచిచెడు గురించి చెప్పాలని అన్నారు. ప్రెసిడెంట్ రెవ మార్గరెట్ మేరీ, (సీఎస్ఏ) మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు అవసరమని తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ముఖ్య అతిథులను పాఠశాల తరపున సత్కరించారు. అదేవిధంగా పలువురు విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కరస్పాండెంట్ నిర్మల, హెచ్‌ఎం సరిత, జయరాం, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

మొదలైన సంక్రాంతి సంబురాలు



బర్దిపూర్‌లో పిండి వంటలు చేస్తున్న మహిళలు



సిరికొండలో పతంగులతో చిన్నారులు

సిరికొండ/నిజామాబాద్‌రూరల్: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సంక్రాంతి సంబురాలు ప్రారంభమయ్యాయి. పండుగ సందర్భంగా మహిళలు పిండివంటకాలు చేయడంలో నిమగ్నమయ్యారు. పిల్లలు, పెద్దలు అనే తారతమ్యం లేకుండా అందరు గాలిపటాలను ఎగురవేస్తున్నారు. సంక్రాంతి సెలవులు ఉండడంతో గ్రామాల్లో సంక్రాంతి పండుగ శోభ సంతరించుకుంది. నేడు బోగి, సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ ఉండడంతో మహిళలు పిండివంటకాలు చేస్తున్నారు. సిరికొండ కిడ్స్‌పార్క్ పాఠశాలలో చిన్నారులకు ఉపాధ్యాయులు పతంగులను పంపిణీ చేశారు.

అయోధ్యకు సైకిల్ యాత్ర

సుభాష్‌నగర్: అయోధ్యలో రామమందిర ప్రారంభం సందర్భంగా ఇందూరు నుంచి అయోధ్య వరకు బజరంగ్ దళ్ నాయకులు నరేష్ గౌడ్, రఘునాథ్ సిద్దు శనివారం సైకిల్ యాత్ర చేపట్టారు. 1200 కిలోమీటర్లు సైకిల్‌పై అయోధ్యకు చేరుకుని శ్రీ రాముడిని దర్శించుకోనున్నారు. కాగా సైకిల్ యాత్రను విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి ధాత్రిక రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు కొడిమేల శ్రీనివాస్, నగర కార్యదర్శి రాంప్రసాద్ చటర్జీ, రవి, కృష్ణపాటిల్, శ్రీపాల్‌చారి, హరీష్, శివ, భారత్, సందీప్, బజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.



జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న నేతలు

పాలస్తీనాపై దాడులు ఆపాలి



ఖలీల్ వాడి: పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను వెంటనే ఆపాలని ఎస్ఐవో జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇర్ఫాన్ అన్నారు. ఈమేరకు శనివారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద ఎస్ఐవో సభ్యులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇజ్రాయిల్ దాడులతో పాలస్తీనా పౌరులు మృతి చెందినట్లు తెలిపారు. సీఐ నరహరి, ఎస్సై అశోక్ బందోబస్తు నిర్వహించారు.

16న కబడ్డీ టోర్నమెంట్

బాల్కొండ: మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామంలో ఈ నెల 16న అండర్ -12 ప్రొ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో ఆర్మూర్, బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల వారు పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి గలవారు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వివరాలకు గోపడి గంగారెడ్డి (94416 08639), రాజారెడ్డి (94416 44625)ను సంప్రదించాలన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	60	90	దోసకాయ	25	50
దొండకాయ	45	60	ఆలుగడ్డ	18	30
జీర్నికాయ	30	70	గోబిగడ్డ	25	50
కాకరకాయ	60	80	గోబిపువ్వు	40	60
వంకాయ	60	90	బీట్‌రూట్	30	60
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	30	50	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు


చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,250	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	59,230		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	గుంటూరుకారం -10.25,1.30, 4.30,7.30,10.30
స్క్రీన్-2	నా సామిరంగ(తెలుగు)-10.20,1.25 హనుమాన్(తెలుగు)-7.20 సైంధవ్(తెలుగు)-10.35
స్క్రీన్-3	హనుమాన్(తెలుగు)-10.30, 4.20 సైంధవ్(తెలుగు)- 1.35,7.35 నా సామిరంగ(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గుంటూరుకారం-9.20,12.40, 4.00,7.20,10.40
స్క్రీన్-2	హనుమాన్(తెలుగు)-9.00,12.20, 3.40,7.00,10.20
స్క్రీన్-3	నా సామిరంగ(తెలుగు)-9.50 సలార్(తెలుగు)-1.00 సైంధవ్(తెలుగు)-4.35,7.35, 10.35
స్క్రీన్-4	మేరీకిస్మస్(తెలుగు)-10.00
	నా సామిరంగ -1.05,4.15,7.15,10.25
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	నా సామిరంగ(తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	సైంధవ్(తెలుగు)